క్లుప్తంగా

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న నాగజ్యోతి

అనంతగిరి: మండల తహసీల్దార్‌గా నాగజ్యోతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పాడేరు కలెక్టరేట్ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న నరసింహమూర్తి కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించి నాగజ్యోతి మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలను అందిస్తానన్నారు.
జి.మాడుగుల: మండల నూతన తహసీల్దార్‌గా వి.డి.గోపాలకృష్ణ సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. పాడేరు కలెక్టరేట్ నుంచి ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన ఎస్.అప్పారావును పాడేరు కలెక్టరేట్‌కు బదిలీ చేశారు.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

ముంచంగిపుట్టు: మండలంలోని సుజనకోట పంచాయతీ కేంద్రంలో గంగమ్మతల్లికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారం రోజుల పాటు గ్రామాల్లో గంగమ్మతల్లిని వివిధ రూపాల్లో దర్శనమిచ్చి పూజలు ఆచరించనున్నారు. గ్రామంలో పూజారి రామ్మూర్తి గంగమ్మతల్లి, పోతురాజు విగ్రహాలను గృహం నుంచి బయటకు తీసి సంప్రోక్షణ చేశారు. అనంతరం విగ్రహాలను ఊరేగించి, పూజలు చేశారు. సర్పంచ్ వెంగడ రమేష, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సమరెడ్డి శంకర్‌రావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఆర్‌వో ప్లాంట్లు, టీవీలు


సర్పంచ్ ద్వారా పంపిణీ చేసిన టీవీ, వాటర్ ప్లాంట్

కొయ్యూరు: మండలంలో 24 అంగన్‌వాడీ కేంద్రాలకు టీవీలు,ఆర్‌వో వాటర్ ప్లాంట్‌లను అందజేస్తున్నట్టు సీడీపీవో విజయకుమారి తెలిపారు.ఆమె దొడ్డవరం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఆర్‌వో వాటర్ ప్లాంట్‌తో పాటు టీవీని, సర్పంచ్ సత్యవతి చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు అన్ని రకాల వసతులను కల్పిస్తోందన్నారు. సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం


అవగాహన కల్పిస్తున్న ఏటీడబ్ల్యూవో తిరుపాల్

జి.మాడుగుల: మండలంలోని నుర్మతిలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను ఏటీడబ్ల్యూవో తిరుపాల్ సోమవారం సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యంటే తక్షణమే వైద్య సేవలందించాలని వార్డెన్ తదితరులకు సూచించారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు


ధ్వజారోహణ కార్యక్రమంలో భక్తులు

రంపచోడవరం: మహాశివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని రంప గ్రామంలోని భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారం ధ్వజారోహణను ఆలయ పురోహితులు గొడవర్తి ప్రసన్నకుమార్ శర్మ చేశారు. ఈ కార్యక్రమంలో శీతంశెట్టి, ధర్మప్రచార సేవా భక్త మండలి సభ్యులు లీలా నాగగుప్తా, వెంకట రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



- గతంలో డిపోల వద్ద గంటల కొద్దీ నిరీక్షణ
- కష్టాల తీర్చిన జగనన్న ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు


ఎండీయూ వాహనం ద్వారా రేషన్ సరకులు పంపిణీ చేస్తున్న అధికారులు


గతంలో రేషన్ సరుకులు మోసుకొని వెళ్తున్న, రంగబయలు గిరిజనులు(ఫైల్)

ముంగిటకే రేషన్

ముంచంగిపుట్టు: రేషన్ సరుకులు గతంలో పొందాలంటే డిపోల ఎదుట గంటల కొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితి.. ఎన్ని పనులు ఉన్నా అన్ని మానుకొని రేషన్ కోసం డిపోలకు వెళ్లాల్సిందే. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో రేషన్ డిపోలు గ్రామానికి చాలా దూరంలో ఉండడంతో పాటు రవాణా వ్యవస్థ లేక పోవడంతో కిలోమీటర్లు కాలినడకన వాగులు, గెడ్డలు దాటి వెళ్లినా వేచినా సరకులు పంపిణీ జరగుతుందో లేదో తెలియని పరిస్థితి ఉండేది.. అక్కడి నుంచి సాయంత్రానికి ఇంటికి చేరుకోవాల్సిన దుస్థితి గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉండేది. డిపోల ద్వారా అరకొరగా రేషన్ పంపిణీ జరిగేది. కొన్ని గ్రామాల్లో రాత్రిళ్లు కొంతమందికే రేషన్ ఇచ్చేవారు. ఏళ్లతరబడి గిరిజనులు రేషన్ సరకుల కోసం కష్టాలు పడుతున్నా టీడీపీ పాలకులు కనీసం పట్టించుకోలేదు.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంతో గిరిజన ప్రాంతాల్లో రేషన్ కష్టాలు గట్టెక్కాయి. రేషన్ డిపోలకు వెళ్లే అవసరం లేకుండా ఎండీయూ వాహనాల ద్వారా ఇంటి వద్దకే రేషన్ సరకులు పంపిణీ జరుగుతోంది. తూకంలో కచ్చితత్వం, ఈ-పాస్ యంత్రాలకు జీపీఎస్ ట్రాకింగ్ అమర్చడంతో సరకుల అక్రమ రవాణాకు తెరపడింది. నిర్దేశిత ప్రాంతాల్లో వాహనాల ద్వారా రేషన్ పంపిణీ జరిగేలా సెంట్రల్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థ పర్యవేక్షిస్తోంది. నిర్ణయించిన తేదీల్లో ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ జరుగుతోంది. జిల్లాలో 221 ఎండీయూ వాహనాల ద్వారా పంపిణీ రేషన్ పంపిణీ జరుగుతుంది. ఇంటి ముంగిటకే రేషన్ అందుతండడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తునానరు.

కష్టాలు తీరాయి



గతంలో రేషన్ సరుకులు పొందేందుకు గ్రామం నుంచి 5 కిలోమీటర్ల కాలినడకన డిపోకు వెళ్లాల్సి వచ్చేది. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరీక్షణ చేసిన సరుకు లు అందుతాయో లేదో తెలియని పరిస్థితి ఉండేది. సీఎం జగనన్న ప్రస్తుతం రేషన్ పంపిణీ వ్యవస్థలో చాలా మంచి మార్పు వచ్చింది. ఇంటి వద్దకే రేషన్ సరకులు వాహనాల ద్వారా అందిస్తున్నారు. ఎటువంటి లంచం, కోతలు లేకుండా రేషన్ పంపిణీ జరుగుతుంది.
– పాంగి లక్ష్మి, సంకిడి గ్రామం, ముంచంగిపుట్టు మండలం

క్రమం తప్పకుండా రేషన్



ప్రతి నెల ఎండీయూ వాహనాల ద్వారా గ్రామాల్లో రేషన్ సరుకులు పంపిణీ జరుగుతుంది. ఎక్కడ ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా,తూకంలో కచ్చితత్వం, ఈ-పాస్ యంత్రాలకు జీపీఎస్ ట్రాకింగ్ అమర్చడం జరిగింది. ప్రజా పంపిణీలో ఎక్కడైనా ఎటువంటి సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫిర్యాదు చేయవచ్చు. ఎండీయూ వాహనాలు క్రమం తప్పకుండా నిర్దేశిత గ్రామాలకు వెళ్లేలా సెంట్రల్ కమాండ్ వ్యవస్థ ద్వారా పర్యవేక్షణ జరుగుతుంది.
– డి.సింహాచలం, జీసీసీ డీఎం, పాడేరు

గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బీకేల ప్రారంభోత్సవాలు


కె.యర్రగొండలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వై.రామవరం: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్‌ల ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బీకేలకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని దాలిపాడు, కె.యర్రగొడ, కోట, యర్రంరెడ్డిపాలెంలలో ఒక్కో భవనం రూ.35లక్షలతో నిర్మించిన గ్రామా సచివాలయాలు, ఒక్కో కేంద్రం రూ.22లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకలలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిన్ని సంక్షేమ పథకాలు, మరింత అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు కర్ర వెంకాయమ్మ, వెదుళ్ల సత్యనారాయణరెడ్డి, గర్జుల చిన్నారావు, మండల సచివాలయాల కన్వీనర్ కరణం కనకరాజు, నాయకులు జి.త్రిమూర్తులు, ఎం.భారతిబాబు, ఎం.బాబి, వి.తిరుపతిరెడ్డి, బి.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే పేదలకు సొంతిల్లు సాధ్యం


లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి


మారేడుమిల్లిలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

అనంతగిరి: సీఎం జగనన్న పాలనలోనే పేదల సొంతింటి కలను సాకారం సాధ్యమైందని ఎంపీపీ శెట్టి నీలవేణి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో నిరుపేద గిరిజనులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పట్టాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు జగనన్న ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారన్నారు.
మారేడుమిల్లి: స్థానిక సచివాలయంలో సోమవారం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ, సర్పంచ్ కొండా జాకబ్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కల జగనన్న వల్లే సాధ్యమైందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు గృహాలు మంజూరు చేస్తోందన్నారు. ఉప సర్పంచ్ బొడ్డేటీ వీరబాబు, పంచాయితీ కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం


గూడ గ్రామంలో పర్యటిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కన్వీనర్లు

హుకుంపేట: మండలంలోని గూడ పంచాయతీ కేంద్రంతో పాటు గొచ్చరి గ్రామాల్లో జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, బూత్ కన్వీనర్లు, గృహసారథులతో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, ఏజెన్సీలో చేపట్టిన అభివృద్ధి పనులపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. కన్వీనర్లు కోటిబాబు, అశోక్‌కుమార్, దేవకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ రోడ్‌షోను విజయవంతం చేయాలి


జీడిగుప్పలో ప్రచారం చేస్తున్న నాయకులు

వీఆర్ పురం: మండలంలో ఈనెల 6న నిర్వహించనున్న వైఎస్సార్‌సీపీ రోడ్‌షోపై అడ్డతీగల సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జీడిగుప్ప, చినమట్టపల్లి తదితర ప్రాంతాల్లో సోమవారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతఉదయభాస్కర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించనున్న రోడ్‌షోకు ముఖ్యఅతిథులుగా విచ్చేస్తున్నారని, పార్టీ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మండల పార్టీ కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బి.సత్యనారాయణ,ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, సర్పంచ్‌లు రామారావు, బాలరాజు, నాయకులు, రాజు, ఉమామహేశ్వరరావు, కాంతారావు, అర్జున్, మహేష్, రాజేష్, వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవోలకు వినతి

రంపచోడవరం/చింతూరు: రంపచోడవరం, చింతూరు ప్రాంతాల్లో ఐటీడీఏ కార్యాలయాల వద్ద ఆదివాసీ ఉద్యోగులు, జేఏసీ నాయకులు, గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన నిర్వహించారు. జీవో నెంబర్-3ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయా ప్రాంత ఐటీడీఏ పీవోలు సూరజ్ గనోరే, కావూరి చైతన్యలను కలిసి వినతిపత్రాలను అందజేశారు. శ్రీనివాస్, రాంబాబు, ప్రదీప్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పల్స్ పోలియో విజయవంతం


మర్రిపాలెంలో సర్వే చేస్తున్న సిబ్బంది

గంగవరం : మండలంలో పల్స్ పోలియో ఇమ్యూనైజేషన్ కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని వైద్యాధికారులు భావన, సాయి రతన్ తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం అన్ని గ్రామాల్లో ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికి సర్వే నిర్వహించారు. అవసరమైన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మంగళవారంతో ఈ కార్యక్రమం ముగుస్తుందని వైద్యాధికారులు తెలిపారు . సర్వేలో సికిల్ సెల్ పరీక్షలు కూడా నిర్వహించారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గిరిజన బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో జరగుతున్న ఇంటర్ పరీక్షలను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ నుంచి వచ్చిన ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాలు పనితీరు, 144 సెక్షన్ అమలు, మాస్ కాపీయింగ్ జరుగకుండా అధికారులు తీసుకొన్న చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. పిల్లలకు త్రాగునీరు, ఇతర సదుపాయాలను పరిశీలించారు. కళాశాల ప్రాంగణంలో సీసీ కెమెరాలు పనిచేస్తు ఉండటంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులతో పాటు తహసీల్దార్ డి.వి.సత్యనారాయణ, సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. సోమవారం జరిగిన ఇంగ్లీష్ -1 పరీక్షకు 334 మంది విద్యార్థులకు గాను 322 మంది హాజరైనట్టు ప్రిన్సిపాల్ సలోమి చెప్పారు.
జి.మాడుగుల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన ఇంటర్మీయెట్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 536 విద్యార్థులకు గాను 514 మంది విద్యార్థులు హాజరైనట్టు చీఫ్ సూపరింటెండెంట్ కె.కె.దొర చెప్పారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రారంభం రేపు

అనంతగిరి: మండల కేంద్రంలోని బుధవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి సోమవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరకు నియోజకవర్గ పరిశీలకులు శోభ హైమావతి, అరకు సమన్వయకర్త రేగం మత్స్యలింగం హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, కన్వీనర్లు, గృహసారథులు తదితరులు హాజరుకావాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

చింతపల్లిరూరల్: మండలంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం పర్యటించనున్నట్టు జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చౌడుపల్లి-2, గొందిపాకలలో సచివాలయ భవనాలు, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

పనులు వేగవంతం చేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ ఉషారాణి, ఎంపీడీవో వెంకటేష్

అరకులోయ రూరల్: గ్రామాల్లో మౌలిక సౌకర్యాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీపీ రంజపల్లి ఉషారాణి తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సచివాలయ కార్యదర్శులతో సోమవారం సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మండలంలో 14 గ్రామ పంచాయతీల పరిధిలోని ఎంపిక చేసిన గ్రామాల్లో మండల పరిషత్ నిధులు రూ.45లక్షలతో చేపడుతున్న తాగునీరు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనులు వారంరోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో వెంకటేష్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ వినీల, వైస్ ఎంపీపీ రామన్న, ఎంపీటీసీ సభ్యుడు ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల్లోనూ మౌలిక సదుపాయాలు


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం

హుకుంపేట: మండలంలోని తడిగిరి పంచాయతీ బొడ్డాపుట్టు గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ.3లక్షలతో చేపట్టనున్న రోడ్డు పనులను అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం శివారు ప్రాంతా ల్లోనూ మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని, ఈ మేరకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తోందన్నారు. సీఎం జగనన్న పాలనలోనే మన్య ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీయస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు భీమలింగేశ్వరావు, సర్పంచ్ సాంభ, నాయకులు రాంబాబు, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీ


రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్న, మండల జేసీఎస్ కన్వీనర్ కొండలరావు.నేతలు, అధికారులు

ముంచంగిపుట్టు: మండలంలోని బంగారుమెట్ట పంచాయతీ శరభపుట్టులో సోమవారం 64 మంది గిరిజన రైతులకు భూ హక్కు పట్టాలను మండల జేసీఎస్ కన్వీనర్ కొండలరావు, సచివాలయ కన్వీనర్ జగన్నాథం, వార్డు సభ్యుడు సోమన్న, రెవెన్యూ అధికారులు పంపిణీ చేశారు. అన్ని విధాలుగా అన్నదాతను ఆదుకుంటు రైతులు మెచ్చిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని మండల జేసీఎస్ కన్వీనర్ కొండలరావు అన్నారు. గిరిజన రైతులు ప్రభుత్వం అందించే ప్రతి రాయితీలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని, పట్టాల పంపిణీ వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి నీలకంఠం, వీఆర్‌వో శ్రీనివాస్, నేతలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం


వీధిలైట్లు తదతర సామగ్రిని అందజేస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి

అనంతగిరి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సోమవారం ఎంపీపీ శెట్టి నీలవేణి చేతులు మీదుగా ఎంపీ నిధులతో కొనుగోలు చేసిన వీధి లైట్లు, దోమల పిచికారీ ట్యాంక్, ఫైర్ సేఫ్టీ సిలండర్లను పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు అందజేశారు. 24 పంచాయతీలకు అవసరమైన సామగ్రిని ఎంపీ నిధులతో అందజేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నీలవేణి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎంపీ మాధవికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవో శ్రీహర్షిత్, ఏవో లక్ష్మీనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అప్పారావు, కో-ఆప్షన్ సభ్యుడు మదీనా, సర్పంచులు పెంటమ్మ, రాములమ్మ, అప్పారావు, రూతు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజల ఆర్థికాభివృద్ధికి బాటలు


రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి


అడ్డతీగలలో సచివాలయాన్ని ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధనలక్ష్మి


అనిగేరులో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను స్థానికులు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల: సంక్షేమ పథకాలతో ప్రజల ఆర్థికాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాటలు వేశారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. అడ్డతీగల పంచాయతీలోని అనిగేరు, డొక్కపాలెం, అడ్డతీగలలోని సీతారామరాజు కాలనీలో సోమవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం ద్వారా కలిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం జగనన్న అనేక సంక్షేమ పథకాలను అమలుచేశారని, ప్రజలకు మౌలికంగా విద్య, వైద్య రంగాల్లో సేవలను విస్తృతం చేశారన్నారు. గిరిజనులకు కొండపోడు హక్కు పత్రాలను ఇచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయాల వ్యవస్థతో ప్రజల చెంతకే పాలన తీసుకొచ్చారన్నారు. జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరిందని స్పష్టం చేశారు. జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, వైస్ ఎంపీపీ కరణం వీరవెంకట సత్యానారాయణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు రాంబాబు, మండల జేసీఎస్ కన్వీనర్ నక్కా మోహన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
ప్రభుత్వ సేవలు మరింత చేరువ : మండల కేంద్రంలోని రెండు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వినూత్నమైన పథకాలతో విప్లవాత్మకమైన సుపరిపాలన అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికీ చేరాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థ, ఆర్‌బీకేలను జగనన్న ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.

ఈ-క్రాప్ ముసాయిదా జాబితా ప్రదర్శన


ఆర్‌బీకేలో రైతుల జాబితాలను ప్రదర్శిస్తున్న సిబ్బంది

పెదబయలు: మండలంలో రబీ సీజన్ 2023-24లో ఈ-క్రాప్ బుకింగ్ నమోదు చేసిన రైతుల జాబితాను రైతు భరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీ చేపట్టి గ్రామసభ నిర్వహించినట్టు మండల వ్యవసాయ అధికారి అడ్డూరు శ్రీనివాస్ చెప్పారు. మండలంలోని ఈ-క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతుల జాబితాను ఆర్‌బీకేల్లో ఈ నెల 5 తేదీలోగా ప్రదర్శించి పంట నమోదు వివరాలను గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు తెలియజేస్తారని, అభ్యంతరాలుంటే తెలియజేయవచ్చన్నారు. రైతులు ఈ-క్రాప్ పంట నమోదు వివరాలు సరిచూసుకోవాలని కోరారు.
గూడెంకొత్తవీధి: ఈ-క్రాప్ బుకింగ్ నమోదు చేసుకున్న రైతుల ముసాయిదా జాబితాలను ఆర్‌బీకే కేంద్రాల్లో ప్రదర్శిస్తున్నట్టు ఏవో మధుసూధనరావు అన్నారు. అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా అందించేందుకు పారదర్శకంగా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.